ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



# ప్రాజెక్టులో దూకి వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ గ్రామానికి చెందిన న్యాయపు సంఘమేశ్వర్ (30) అనే వ్యక్తి బుధవారం మద్యాహ్నాం 1.30 గం.లకు ప్రాజెక్టు 16 గేట్ల సమీపంలో గల గణేష్ ఆలయం వద్ద నిజాంసాగర్ ప్రాజెక్టులో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై శివకుమార్ పేర్కొన్నారు. తన కుమారుడు కోడలితో తీసుకున్న విడాకుల కారణంగా మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది ప్రాజెక్టులో దూకి చనిపోయాడని మృతుని తండ్రి హన్మండ్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెళ్ళడించారు.



# యువతలో స్కిల్స్ పెంచేందుకు ప్రణాళికలు

## ప్రైవేటు పరిశ్రమలు, కంపెనీల..
## ప్రతినిధులతో సమావేశం
## జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**ప్రజాపక్షం/కరీంనగర్:** జిల్లాలోని పరిశ్రమలు, ఆసుపత్రులు తదితర సేవా రంగ సంస్థల్లో యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో వివిధ ప్రైవేట్ పరిశ్రమలు, కంపెనీల ప్రతినిధులు, ఫ్యూచర్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ డైరెక్టర్ రుచి గుప్తా తో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న ఉద్యోగాల కోసం అవసరమైన స్కిల్స్ యువత పెంచుకునేలా చూడాలన్నారు. తమ పరిశ్రమలు, కంపెనీల్లో పనిచేసేందుకు అవసరమైన స్కిల్స్ కల్గిన అభ్యర్థుల కోసం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిని సంప్రదించాలని, ప్రైవేటు పరిశ్రమల ప్రతినిధులకు సూచించారు. నైపుణ్యాలు పెంపొందించే ఐటిఐ, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొనేలా చూడాలన్నారు. స్కిల్ అప్ గ్రేడ్ , స్కిల్ డెవలప్మెంట్ గురించి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. స్థానిక యువతలో స్కిల్స్ పెంచి ఉద్యోగాలు సాధించేలా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా ఉపాధి కల్పన శాఖ జాయింట్ డైరెక్టర్ రేఖా రాణి, డిప్యూటీ డైరెక్టర్ రమేష్ బాబు, ఉపాధి కల్పన శాఖ వరంగల్ రీజినల్ ఆఫీసర్ రవీందర్, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి తిరుపతిరావు, మెప్మా పీడీ స్వరూప రాణి, పరిశ్రమల శాఖ జిఎం సాల్మన్ రాజ్ , వివిధ శాఖల అధికారులు, టాటా, ఆదర్శ, వరుణ్ మోటార్స్, అపోలో, కరీంనగర్ డెయిరీ , రైస్ మిల్, గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులు, మలబార్ గోల్డ్ కరీంనగర్ శాఖప్రతినిధులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కారానికి 'ఇంటింటి సిపిఐ' పార్టీ




**ప్రజాపక్షం/కోరుట్ల :** నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న సిపిఐ పార్టీని ఆదరించి చేయూతనివ్వాలని భవిష్యత్తులో ప్రజా పోరాటాలను బలోపేతం చేయడానికి సిపిఐ కి అన్ని వర్గాల ప్రజలు ఆర్థిక సహకారం అందించి ప్రజా ఉద్యమాల నిర్మాణానికి తోడ్పాటు ఇవ్వాలని సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కోరుట్ల నియోజకవర్గంలో ఇంటింటా సిపిఐ కార్యక్రమాన్ని బుధవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటా సిపిఐ కార్యక్రమాన్ని సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ప్రారంభించామని తెలిపారు. సిపిఐ చేపట్టిన పోరాటాలు సాధించిన విజయాలు అలాగే రాబోయే రోజుల్లో ప్రజల కోసం చేయవలసిన కార్యక్రమాలను వివరించేందుకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు.ప్రధానంగా ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడానికి ఈ ప్రచారంలో పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజల సాధకబాధకాలను స్వయంగా అడిగి తెలుసుకుంటామని పేర్కొన్నారు.

2లో

# పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి అవార్డుల పంట

## ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** తెలంగాణ రాష్ట్ర స్థాయిలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అందించిన సేవలకు గాను అవార్డుల పంట పండించినందుకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆసుపత్రి సూపరిండెంట్ కే శ్రీధర్ మరియు సిబ్బందిని అభినందించి ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వైద్య ఆరోగ్య రంగంలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి అరుదైన మైలురాయిని చేరుకుందనీ ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే పురస్కారాల్లో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి అత్యధిక అవార్డులను సొంతం చేసుకొని రాష్ట్రం లోనే ఉత్తమ ఆసుపత్రిగా నిలిచిందనీ, తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక అవార్డు లు పొందిన ఘనత పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి కి దక్కిందనీ, జిల్లా ఆసుపత్రికి 4 అవార్డు లు రావడం గమనార్హమని, బెస్ట్ సూపరిండెంటంట్ కేటగిరిలో జిల్లా ఆసుపత్రి సూపరిండెంటంట్ డాక్టర్ శ్రీధర్ ఆరోగ్యశ్రీ కేసులలో రాష్ట్రంలో ప్రథమ స్థాయిలో నిలిచినందుకు మరో అవార్డు, టీ హబ్ ద్వారా అత్యధిక రక్త పరీక్షలు చేసినందుకు గాను మరో అవార్డు సొంతం కావడంతో ఈ అవార్డులను జిల్లా ఆసుపత్రి సూపరిండెంటంట్ డాక్టర్ కొండా శ్రీధర్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డామోదర రాజనరసింహ చేతుల మీదుగా మంగళ వారం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. జిల్లా ఆసుపత్రికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు దక్కడం పట్ల జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు ,సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. పెద్దపల్లి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో సంవత్సర కాలంలో ప్రజలకు అందించిన సేవలు అందించారని తెలిపారు.



2లో

## మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** మహిళల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 6 నుంచి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవాల సందర్భంగా బుధవారం సురక్షిత మాతృత్వ దినోత్సవం కార్యక్రమం, జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,



2లో

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాపక్షం/ భీమారం :** ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం భీమారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ఎస్సీ సంక్షేమ పాఠశాల, వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు, వంటశాల, భోజనశాలలను పరిశీలించిన కలెక్టర్.. విద్యార్థులకు



2లో

## ప్రజా సమస్యల పరిష్కారానికి 'ఇంటింటి సిపిఐ' పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

గతఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యంగా ఆరు గ్యారెంటీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలో ఆలస్యం జరుగుతుందని తెలిపారు.భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో 1925 లో ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పరాయి పాలన పోయి మన దేశాన్ని మనమే పరిపాలించుకోవాలని స్వాతంత్ర ఫలాలు ప్రజలందరికీ చేరాలని ఎన్నో పోరాటాలు చేసి ఎందరో అమరులయ్యారని అటువంటి సిపిఐ పార్టీ భవిష్యత్తులో కూడా ఈ దేశంలో గాని ప్రపంచ శాంతికోసం,ప్రజల ఆత్మ కోసం పోరాడే కమ్యూనిస్టు పార్టీని ఆదరించి అభిమానించాలని ఆయన కోరారు.ఇండ్ల స్థలాలు నిరుపేదలైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఆసరా పెన్షన్ లు పెంచి ఇవ్వాలని ప్రజలు కోరుతున్నార న్నారు.ఇరాన్ అమెరికాల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని శాంతి చర్చలతో ఆపాలని కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం గ్యాస్ నిల్వలు ఉండే విధంగా చర్యలు గైకొనాలని పెట్రోల్ డీజిల్ ఈ దేశానికి సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పెట్రోల్ డీజిల్ కొరత ఏర్పడి ధరలు పెంచితే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజల మీద ఆర్థిక భారం పడకుండా చూడాలని పేర్కొన్నారు. ఫసల్ బీమా యోజన పథకం అమలు చేసి అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించాలన్నారు. కార్మికులకు అనుకూలంగా కార్మిక చట్టాలు అమలు చేయాలని కనీస వేతనాలు పెంచాలని కోరారు. రానున్న రోజులలో ఈ ప్రజా సమస్యలపై పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఆదరించి ఇంటింటా ప్రచారంలో భాగంగా మీ వద్దకు వస్తున్న పార్టీ శ్రేణులకు విరివిరిగా విరాళాలు ఇవ్వాలని పార్టీని బలోపేతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, ఎండి ముక్రం, మునుగోరి హనుమంతు, ఇరువురాల భూమేశ్వర్,వెన్న మహేష్,సాయి కిరణ్, గాద దేవదాస్, ఎన్నం రాధా,అందే వంశీకృష్ణ,కొక్కుల శాంత, కమ్యూనిస్టు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కోనేరుపల్లి సర్పంచ్‌కు జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి

**ప్రజాపక్షం/చొప్పదండిః** చొప్పదండి మండలంలోని కోనేరుపల్లి గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల్‌రాజు జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి సాధించారు. భారత గ్రామీణాభివృద్ధిని వేగవంతం చేయడానికి, దేశంలోని 1.5 లక్షలకు పైగా ఉన్న గ్రామ సర్పంచులను అనుసంధానిస్తూ ఒకే వేదికపైకి తెచ్చే క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రూపొందించిన సర్పంచ్ సంవాద్ యాప్ ద్వారా మార్చి నెలలో భారత ప్రభుత్వం ఇచ్చిన క్రీడా మిత్ర పంచాయతీ ప్రణాళికలో భాగంగా గ్రామంలోని యువతని క్రీడలవైపు మళ్లించే విధంగా కృషి చేసి వారితో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్ పోటీలలో పాల్గొనే విధంగా ప్రోత్సహించి రూపొందించిన వీడియోకు గాను కోనేరుపల్లి గ్రామం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. దీనికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో బహుమతి గెలుచుకున్నట్లు సర్పంచ్ తెలిపారు.

# మున్సిపల్‌లో డిప్యూటీ మేయర్‌కు చాంబర్ కేటాయించడం సిగ్గుచేటు

### సిపిఐ కరీంనగర్ నగర సమితి




**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ నగర పాలక సంస్థలో మార్పు తెస్తామని చెప్పిన బిజెపి రెండు నెలలు కాకముందే బిఆర్ఎస్ అవలంబించిన విధానాలనే అవలంబిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా డిప్యూటీ మేయర్ ఛాంబర్ ప్రారంభించుకోవడం చూస్తుంటే అవినీతికి బిజెపి కూడా ఏం తక్కువ కాదని నిరూపించుకుంటుందని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శులు పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజులు విమర్శించారు. నగర పాలక సంస్థలో మున్సిపల్ కమిషనర్ బిజెపికి అనుకూలంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. గతంలో మున్సిపల్ లో డిప్యూటీ మేయర్ ఛాంబర్ ను ఏర్పాటు చేస్తే బిజెపి పార్టీ తీవ్రంగా వ్యతిరేకించి పోరాటాలు చేసిందని, నేడు అధికారంలోకి వచ్చాక గత పాలనలో అవలంబించిన విధానాలే బిజెపి అవలంబించడం దుర్మార్గమని అన్నారు. గతంలో రాష్ట్ర మంత్రిని అడ్డుపెట్టుకొని డిప్యూటీ మేయర్ చాంబర్ ఏర్పాటు చేశారని, ఇప్పుడు కేంద్రమంత్రిని అడ్డు పెట్టుకొని ఏర్పాటు చేశారని వారికి వీరికి ఏమీ తేడా లేదని అధికార దాహం తప్ప ప్రజల సమస్యలు పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆరోపించారు.

# స్వయం రెస్టారెంట్ బాంకెట్ హాల్ ప్రారంభం

### ప్రజలకు నాణ్యమైన సేవలందించండి :ఎమ్మెల్యే సత్యం



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్ః** కరీంనగర్ నగరంలోని డీమార్ట్ రోడ్డులో ఈ ఎన్ గార్డెన్స్ ఎదురుగా నిర్మితమైన స్వయం రెస్టారెంట్ బాంకెట్ హాల్, గదుల సముదాయాన్ని బుధవారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అతిధిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు తదితర ప్రజాప్రతినిధులు పాల్గొని యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరీంనగర్ వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఆధునిక సదుపాయాలతో కూడిన రెస్టారెంట్లు, బాంకెట్ హాల్స్ అవసరం పెరుగుతున్నాయని తెలిపారు. స్వయం రెస్టారెంట్ వంటి సదుపాయాలు ప్రజలకు మంచి వాతావరణంలో సేవలు అందించడమే కాకుండా నగర అభివృద్ధికి తోడ్పడతాయని పేర్కొన్నారు. యువ పారిశ్రామికవేత్తలు ఇలాంటి వ్యాపారాలు ప్రారంభించడం అభినందనీయమన్నారు. కొత్త జైపాల్ రెడ్డి, ఏసిపి వెంకటస్వామి, సిఐ తిరుమల్, స్థానిక కార్పోరేటర్లు ఒంటెల సత్యనారాయణ రెడ్డి, గుమ్మడి రాజ్ కుమార్, రమణారెడ్డి, బండారి వేణు పాల్గొన్నారు. రెస్టారెంట్ నిర్వాహకులు మడ్లపల్లి సాయికృష్ణ, బూస సాయి శ్రవణ్, అన్నింద్ల ఉత్తేజ్ , చేకుర్తి సురేందర్, సజ్జనపు సాయి కుమార్ అతిథులను ఆహ్వానించి ఏర్పాట్లు చేశారు.

# పాడి కౌశిక్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ డబుల్ డ్రామాలు

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్ః** కరీంనగర్‌లో డంపుయార్డు విషయంలో బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు చెత్తతో చెత్త రాజకీయాలు చేస్తున్నాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో స్మార్ట్ సిటీ నిధులలో కోట్ల రూపాయలు కొల్లగొట్టి అవినీతి పాలన చేశారన్నారు. కరీంనగర్‌లో గుట్టలు గుట్టలుగా చెత్త పేరుకు పోవడానికి ప్రధాన కారణం గత బిఆర్ఎస్ పార్టీ అసమర్ధ పాలన కాదా? అని ప్రశ్నించారు. గత ఏడాది జనవరి 24న కేంద్ర పురపాలక శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో తెగ హడావుడి చేసి డంపు యార్డు సమస్యకు పరిష్కారం చూపుతామన్న బండి సంజయ్ ఇప్పుడు డంపు యార్డు విషయంలో రెండు నాల్కల ధోరణి అవలంభిస్తున్నారని పేర్కొన్నారు. చెత్తను తరలిస్తామని అడ్డగోలు హామీలు ఇచ్చి మున్సిపల్ ఎన్నికల్లోనూ ఓట్లు దండుకున్నారని ఆరోపించారు. కరీంనగర్‌లో ఒకటి, హుజురాబాద్‌లో మరొకటి మాట్లాడుతూ డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్‌లోని డంప్ యార్డులో చెత్తను తొలగించే విషయంలో బండి సంజయ్ కేంద్రం నుంచి ఒక్క రూపాయి అయినా తెచ్చారా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వాటాను దాచి కరీంనగర్‌ను కేంద్రమే అభివృద్ధి చేస్తుందని అబద్దాలు చెప్పారని, ఇప్పటికైనా ప్రజలకు భ్రమలు కల్పించడం మానుకోవాలని అనారు. హుజురాబాద్‌లో బిఆర్ఎస్, బిజెపి ఏతలు దీక్షల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని, ఉరేసుకుని చస్తామంటూ పల్టీలు కొడుతున్నారని విమర్శించారు. బిఆర్ఎస్, బిజెపిలను ప్రజలు ఉరికించి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ నేతలు ఉరేసుకోవాల్సిన అవసరం లేదని, ప్రజలే ఉరివేస్తారని అన్నారు. కరీంనగర్‌లోని డంప్ యార్డులో చెత్తను పూర్తిగా తొలగించి వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ ద్వారా ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి ఎటువంటి నిల్వ లేకుండా చేయాలని ప్రభుత్వం చిత్తశుద్దితో ఉందన్నారు. ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి నెరవేరుస్తారన్నారు. చెత్త నిల్వ లేనప్పుడు అది సిర్సపల్లిలో ఏర్పాటు చేసిన.. ఎక్కడ ఏర్పాటు చేసినా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగవని పేర్కొన్నారు. ఇప్పటికైనా డంప్ యార్డు విషయంలో బిజెపి, బిఆర్ఎస్ చేస్తున్న కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో తాజొద్దీన్, పిట్టల రవీందర్, కార్పోరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి, వరాల నర్సింగం ,పర్వతం మల్లేశం, కాంతాల జగన్‌రెడ్డి, నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి, సరిల్ల ప్రసాద్, ఇక్రమ్, సిఖిందర్, కొట్టె ప్రభాకర్, ఖలీల్, దేవేందర్ పటేల్, హనీఫ్ తదితరులున్నారు.

# ఎండిఆర్ టిబి చికిత్సకు శస్త్రచికిత్సతో పరిష్కారం

### యశోద హాస్పిటల్స్ డాక్టర్ మంజునాథ్

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్ః** భారతదేశంలో ప్రధాన ప్రజారోగ్య సవాలుగా మారిన మల్టీడ్రగ్ రెసిస్టెంట్ ట్యూబర్క్యులోసిస్ (ఎండిఆర్ టిబి) నివారణలో బహుళ విభాగాల సమన్వయం ఎంతో అవసరమని యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ కన్సల్టెంట్ థొరాసిక్ సర్జన్ డాక్టర్ మంజునాథ్ బాలే అన్నారు. బుధవారం యశోద హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాధారణ టిబి మందులకు లొంగని వ్యాధిని ఎండిఆర్ టిబిగా పరిగణిస్తారని, దీని చికిత్స అత్యంత క్లిష్టమైందని వివరించారు. డ్రగ్ థెరపీ ఈ వ్యాధి చికిత్సకు పునాది అయినప్పటికీ, కొన్ని ప్రత్యేక సంధర్భాల్లో శస్త్ర చికిత్స ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చని తెలిపారు.

## ఫీజుల కోసం విద్యార్థులపై మానసిక దాడి

(మొదటి పేజీ తరువాయి)

పరీక్షల సమయంలో విద్యార్థులను ప్రోత్సాహించాల్సింది పోయి ఫీజులు చెల్లించలేదని నెపంతో వారికి మానసిక వేదనకు కొన్ని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు గురిచేస్తున్నాయన్నారు. విద్యాశాఖ నిబందనలు పాటించటం వైపల్యంగా ఉండే విద్యాసంస్థలు ఫీజుల వసూళ్లలో నిక్కచ్చిగా ఉంటారన్నారు. ప్రభుత్వ ఆదేశాలను బేఖాతర్ చేసి అధిక ఫీజులను వసూలు చేయటమే గాకుండ ఇంకా ఫీజుల కోసం పిల్లలను మానసికంగా గురిచేస్తూ విద్యా బోధన చక్కగా అందిస్తున్నారని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఫీజుల కోసం అభంశుభం తెలియని విద్యార్థులు క్లాసుల నుండి బయటకు పంపి ప్రిన్సిపల్ గది ముందు గంటల తరబడి నిలబెట్టడం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయటమే అన్నారు. తల్లిదండ్రులపై అధిక భారం మోపితే ఏ విధంగా ఫీజులు చెల్లిస్తారని ప్రశ్నించారు. ధనార్జనే ధ్యేయంగా ఈ ప్రైవేటు పాఠశాల ఆగడాలను ఏఐఎస్ఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి విద్యార్థులను ఫీజుల కోసం వేధిస్తూన్న ప్రైవేటు విద్యసంస్థలపైచర్యలు తీసుకోవాలని, ఆయా పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని జనార్ధన్ డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

(మొదటి పేజీ తరువాయి)

మెనూ ప్రకారం పౌష్టికాహారం, శుద్ధమైన తాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం దాంపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారులు నిబంధనల ప్రకారం ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుకను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పారిశుధ్యం, తాగునీటి సరఫరాపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. జిల్లాలోని 552 మంది అంగన్వాడీ కేంద్రాల బాధ్యులకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. జిల్లా సంక్షేమశాఖ, వైద్య ఆరోగ్య శాఖ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నపిల్లలకు మెరుగైన సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రసవానంతర తల్లులకు కూడా ఆరు నెలలపాటు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యాచరణ వివిధ శాఖలకు అప్పగించారని దీనిలో భాగంగా ఇప్పటివరకు అమలవుతున్న ప్రభుత్వ పథకాల వివరాలు ప్రజలకు తెలియజేయడం, అలాగే భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై ఒక నివేదిక సిద్ధం చేయడం జరుగుతుందని వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాలు రెండు మున్సిపాలిటీల పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు పగడ్బందీగా అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు. స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరమని ఎవరైనా అటువంటి చర్యలు పాల్పడితే కఠిన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని హెచ్చరించారు. గర్భిణులు బాలింతలు తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని, పోషకాహారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యం అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని వెల్లడించారు ఇందులో భాగంగా త్వరలో అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. అన్ని హాస్టళ్లలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, డైట్ చార్జీలు 40 శాతం పెంచామని, కాస్మొటిక్ ఛార్జీలు 200 శాతం పెంచామని తెలిపారు. అంగన్వాడీలకు ప్రతి ఇంటితో అనుబంధం ఉంటుందని స్పష్టం చేశారు. అంగన్వాడి కేంద్రాలకు నూతన భవనాలు వివోఏ భవనాలు జిల్లాలో నిర్మిస్తున్నామని తెలిపారు. మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కింద వివిధ పథకాలు అమలు చేస్తుందని వివరించారు. మహిళలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పదివేల కోట్ల రూపాయల విలువైన ఉచిత బస్సు ప్రయాణాలు చేశారని గుర్తు చేశారు.

## యాసంగి వరి కోతలు ప్రారంభం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన పరికిపండ్ల నగేష్ అనే రైతు తను సాగుచేసిన కావేరి ఆడ, మగ సీడ్ పంట పొలాన్ని హార్వెస్టర్ తో వరి కోతలు ప్రారంభించారు.వాతావరణ శాఖ వారం రోజులపాటు అక్కడక్కడ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్న నేపథ్యంలో బుధవారం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో రైతు వరి పంట పొలాలను హార్వెస్టర్ యంత్రాలో వరి కోతలు చేపట్టారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ పరిధి పూసాల పదమూడు పద్నాలుగ వార్డు కౌన్సిలర్ లు సిద్ధ తిరుపతి వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పశువులకు గాలి కుంట వ్యాధి సోకితే పాల ఉత్పత్తి, పని సామర్థ్యం గణనీయంగా తగ్గిపోతుందని,అలాగే వ్యాధి తీవ్రత అధికమైతే పశువులు మరణించే అవకాశం ఉందన్నారు. మొదటి దశలోనే ఆవు జాతి, గేదె జాతి పశువుల యజమానులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజమల్లు, జానీ, కంకణాల శ్రీనివాస్, బాపు నాగరాజు,వార్డు సభ్యులు,పశు వైద్యులు, పాల్గొన్నారు.

## మంచినీటి ఎద్దడిని నిర్మూలనకు మరమ్మత్తులు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** వేసవికాలం దృశ్య త్రాగునిటీ కష్టాలు లేకుండా ఉండటానికి మంచినీటి ఎద్దడి సమస్యను నిర్మూలించి అందుకే మరమ్మత్తుల కార్యక్రమం చేపట్టినట్టు సుల్తానాబాద్ పట్టణంలోని మూడో వార్డు బీజేపీ కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ తెలిపారు. వార్డులో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్టు కౌన్సిలర్ కుమార్ అన్నారు.

### కాటమయ్య దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** కాటమయ్య ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని సుల్తానాబాద్ మండలంలోని నారాయణరావుపల్లి గ్రామంలో నైవేద్యం అభిషేకం కార్యక్రమాలను నిర్వహించారు. నారాయణరావు పల్లెలో గొల్లపల్లి గౌడ సొసైటీ ఆధ్వర్యంలో గౌడ సంఘం అధ్యక్షులు పోన్నం నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో కంతమహే స్వామికి అభిషేకం నైవేద్యం పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రీ కాటమయ్య స్వామికి గౌడులు కంతమహేశ్వరమని తాటి ముంజలతో అభిషేకం చేసి చేసిన తర్వాతనే గౌడ్లకు సంబంధించిన పండుదాటి కల్లు గీయడానికి ముహూర్తం చేయడం జరుగుతుందని అన్నారు. శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు మెండుగా ఉండాలని కంతమహేస్వామిని వేడుకొని పండు తాళ్లు గీయడం మొదలు పెడతామని తెలిపారు. ముఖ్యఅతిథిగా గొల్లపల్లి మాజీ ఎంపిటిసి మోలుగురి అంజయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ కంటమైన స్వామిని గౌడుల ఆరాధ్య దైవం కాబట్టి అభిషేకం చేస్తూ ఏ ఆపద రాకుండా కాపాడాలని వారు చేసే వృత్తిలో నైపుణ్యం ఉండాలని వారిని ఏ ఆపద రాకూడదని ఆ భగవంతున్ని కంతమహే స్వామిని మరి ఎల్లమ్మ తల్లిని కోరినామని తెలిపినారు.

## ఉద్యోగుల సమస్యల పట్ల ప్రశ్నించే గొంతుక టిఎన్‌జిఓ సంఘం

### జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ఉద్యోగుల సమస్యల పట్ల ప్రశ్నించే గొంతుకే టీఎన్జీవో సంఘం అని పెద్ద పెల్లి జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు బొంకురి శంకర్ అన్నారు. బుధవారం రోజున 2026 సంవత్సరానికి గాను టీఎన్జీఓ సభ్యత్వ కార్యక్రమము పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ అధ్యక్షులు బొంకూరి శంకర్ నాయకత్వంలో జిల్లా ఖజానా కార్యాలయం, పెద్దపల్లి నుండి ప్రారంభించబడింది. జిల్లా వ్యాప్తంగా ఈ రోజు నుండి విభాగాల వారీగా సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని, పెద్దపల్లి జిల్లాలోని ప్రతి ఒక్క నాన్ గెజిటెడ్ ఉద్యోగి రెండు వందల రూపాయలు చెల్లించి టిఎన్జీఓ సభ్యత్వాన్ని స్వీకరించాల్సిందిగా, తద్వారా ఉద్యోగుల సమస్యల పట్ల ప్రశ్నించే గొంతుకగా మారాలని, టీఎన్జీఓ సంఘ నాయకత్వం ఎప్పుడు ప్రాథమిక సభ్యునికే మొదటి ప్రాధాన్యతనిస్తూ సమస్యల సాధనకు కృషి చేస్తుందని, ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంను విజయవంతం చేయాలని, తదుపరి జరిగే జిల్లా టీఎన్జీఓ ఎన్నికల్లో ఆసక్తిగా పాల్గొని ఉద్యోగుల పక్షాన నిలిచి, ఉద్యోగుల సమస్యలను సాధించే మంచి నాయకుల్ని ఎన్నుకొనుటలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలో మొదటి సభ్యత్వ రశీదును జిల్లా ఖజానా శాఖ, పెద్దపల్లి ఉద్యోగి అయిరెడ్డి సందీప్ రెడ్డి కి బొంకూరి శంకర్ చేతుల మీదుగా అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ఆడెపు శ్రీనివాస్, కరికే స్వప్న కుమారి, నిమ్మల మనెమ్మలకు రశీదులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ జిల్లా కోశాధికారి ఆడెపు శ్రీనివాస్, జిల్లా సంఘ భాద్యులు శ్రీధర్, మహేందర్, భూమన్న, శిల్ప, సౌమ్య, స్వప్న, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు అయిరెడ్డి సందీప్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్, ప్రేమ్ సాగర్, జిల్లా ఖజానా శాఖ ఉద్యోగులు సంతోష్, శ్రీనివాస్, రవి, మనెమ్మ, ప్రకాష్, హారిక, దివ్య, అరవింద్,తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకల ఏర్పాట్ల పై సమీక్ష

**ప్రజాపక్షం/రామగిరి :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి, మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని, అందుకు కావలసిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. ఈ నెల 11వ తేదీన మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి, 14 వ తేదిన భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని సింగరేణి వ్యాప్తంగా నిర్వహించనున్న జయంతి వేడుకలలో భాగంగా రామగుండం3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యం లో నిర్వహించబోయే వేడుకల ఏర్పాట్లపై బుధవారం జి.యం. కార్యాలయం నందు నిర్వాహక కమిటీ సభ్యులు, ఎస్.సి., ఎస్.టి., బి.సి, ఒబిసి ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడుతూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇట్టి వేడుకలకు అధికారులు, ఉద్యోగులు, కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ఎస్వోటుజియం బి.వి.సత్య నారాయణ, అధికారులు బి.టి.మురళీ కృష్ణ, ఐలయ్య, సునీల్ ప్రసాద్, మనోజ్, షబ్బీరుద్దీన్, కోల శ్రీనివాస్, ఎస్సీ లైజన్ ఆఫీసర్ జి.మహేష్, ఎస్టీ లైజన్ ఆఫీసర్ ఎల్.వినాయక్, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు బత్తుల శంకర్, ఎ.బాల అంకూస్, కిషన్ నాయక్, బిక్ష నాయక్, రాజేష్ కుమార్, రమేష్, రాజన్న, బి.సి, ఒబిసి ఉద్యోగుల సంఘం సభ్యులు నాగెల్లి సాంబయ్య, కిషన్, మహేందర్, బెల్లం శ్రీనివాస్, జి.శ్రీనివాస్, వివిధ గనుల సంక్షేమ అధికారులు, లతో పాటు ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఘనంగా ఫేర్‌వెల్ డే వేడుకలు

**ప్రజా పక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో బుధవారం ఫేర్‌వెల్ డే వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా నృత్య ప్రదర్శనలు, పాటలు, వినోదాత్మక కార్యక్రమాలు హాజరైన వారిని అలరించాయి.విద్యార్థులు తమ పాఠశాల జీవితంలోని అనుభవాలను పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.పాఠశాల అందించిన విలువలను ఎప్పటికీ గుర్తుంచుకోవాలని అన్నారు.ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు బంగారంలా మెరవాలని ఆకాంక్షిస్తూ,ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు.ఉపాధ్యాయులు విద్యార్థులతో గడిపిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు తమ గురువులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

### -మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్

**ప్రజా పక్షం/మంథని :** మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో క్రీడలు ఆడుకునే క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా మున్సిపల్ పరంగా చర్యలు తీసుకుంటామని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మంథని జూనియర్ కళాశాల మైదానంలో మార్నింగ్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు మాచిడి రాజు గౌడ్ ,ఎల్లంకి వంశీధర్, పోతరవేన శ్రీలత క్రాంతి లను వారు సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ జూనియర్ కళాశాల మైదానంలో క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. కళాశాల మైదానంలో ప్రతిరోజు ఉదయం వాకర్స్ తో పాటు మార్నింగ్ క్రికెట్ ఆడుకునే వారితో గ్రౌండ్ సందడిగా మారుతుందన్నారు. క్రికెట్ క్రీడ కూడా శరీరానికి మంచి వ్యాయామం ఇస్తుందని ప్రతిరోజు క్రికెట్ ఆడేవారు సంతోషంగా ఉంటారని అన్నారు.

## శ్రీపాద ట్రస్ట్ ఆధ్వర్యంలో మొదటి బ్యాచ్ కంటి ఆపరేషన్లు పూర్తి

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 3,4 తేదీలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీ దుద్దిల్ల శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా ముత్తారం మండలం కేంద్రంలో శ్రీపాద ట్రస్ట్ వారిచే, హైదరాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి పరీక్షల అనంతరం కంటి ఆపరేషన్ అవసరం ఉన్న వారికి బ్యాచిలవారీగా తేదీలు నిర్ణయించడం జరిగింది.కంటి ఆపరేషన్లు అవసరం ఉన్న మొదటి బ్యాచ్ ఆపరేషన్ మహేందర్ యాదవ్ పర్యవేక్షణలో దిగ్విజయంగా మొదటి బ్యాచ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది. రెండో బ్యాచ్ ని బుధవారం కంటి ఆసుపత్రి కోసం తరలించారు. కాగా కంటి ఆసుపత్రి చేయించుకున్న వారు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి, శీను బాబుకి, పుష్పగిరి ఆస్పత్రి యాజమాన్యానికి, మహేందర్ యాదవ్ కి తోపాటు మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీకి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం కి కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణి కార్మికుల ఇబ్బందులకు గురి చేస్తున్న అర్జీ –3ను అధికారులు

**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలం సెంటనరీ కాలనీలో విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్ జి త్రీ లో అధికారుల ఆగడాలు ఎక్కువ అవుతున్నాయి సింగరేణి కార్మికుల క్వాటర్స్ లో వారి పిల్లలు కూతురు కొడుకు అల్లుడు ఉంటే మీరు ప్రైవేటు వారని చెప్పి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కరెంటు కట్ చేయడం,నీళ్ల కట్ చేయడం,కార్మికులకు పీనల్ రెంట్ వేయడం ఇది ఎక్కడి న్యాయం. సింగరేణి కంపెనీలో 11 డివిజన్లో ఎక్కడ లేని ఈ పద్ధతి ఇక్కడ చేయడం విడ్డూరం అధికారులు సింగరేణి కంపెనీలో పని చేస్తున్నామని మరిచిపోయి మాకే అధికారం ఉన్నది మేము ఇష్టరాజ్యాంగ వ్యవహరిస్తాం అంటున్నారు. అధికారులకు అడుగులకు మడుగులొత్తుతున్న యూనియన్ నాయకులు గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘం కార్మిక కుటుంబాలను ఇబ్బంది పెడితే కూడా మాట్లాడకపోవడం బాధాకరం. ఆర్జీత్రీ లో అనేకమైన సమస్యలు ఉన్న తాగునీటి శుభ్రత కార్మికుల సంక్షేమం మరిచి కేవలం కార్మికులను ఇబ్బందులకు గురి చేసే విధంగా అధికారులు వ్యవహరించడం సరైనది కాదు. వందల క్వార్టర్స్ ఖాళీగా ఉన్నాయి శిథిల వ్యవస్థ లో ఉన్నాయి వాటిని పట్టించుకోకుండా కార్మిక కుటుంబాలు ఉంటే ఇబ్బందులకు గురి చేస్తారా ఎండాకాలం అని కూడా చూడకుండా పిల్లలకు స్కూలు ఉన్నాయి అని చూడకుండా కార్మిక కుటుంబాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు సింగరేణి ఆర్జీత్రీ లో ఉన్న జి.ఎం, పర్సనల్ &ఎస్టేట్ అధికారుల తీరు మారకపోతే భారతీయ జనతా పార్టీ తరఫున జి.ఎం ఆఫీస్ ముట్టడి చేస్తాం అని అన్నారు.

## వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిఎస్ఐ రవికుమార్

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని అడవి శ్రీరాంపూర్ చౌరస్తా వద్ద సాయంత్రం వేళలో ఎస్సై రవి కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు ముమ్మరంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సరైన వాహన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూద్విచక్ర వాహనాల పై త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వద్దని, పరిమితికి మించిన వేగంతో వెళ్లవద్దని సూచించారు. రహదారి పై వస్తున్న ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేసి, వాహనదారుల లైసెన్స్ లను పరిశీలించారు. వాహన ధ్రువీకరణ పత్రాలు లేని వారికి జరిమానాతో పాటు శాఖపరమైన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదిగ శక్తి పట్టణ అధ్యక్షునిగా కుక్క రవి

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** మాదిగ శక్తి పెద్దపల్లి పట్టణ నూతన కమిటీని బుధవారం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్నీ ప్రకటించారు. అధ్యక్షులుగా కుక్క రవి,ఉపాధ్యక్షులుగా అంతర్గామ్ శ్రీనివాస్, కుక్క మల్లేష్,ప్రధాన కార్యదర్శిగా ఆర్నకొండ ఈశ్వర్, కార్యదర్శిగా జనగామ శ్రావణ్ కుమార్,ప్రచార కార్యదర్శిగా జోగు ఆశిష్, కోశాధికారిగా బొంకూరి శ్రీధర్ లను నియమించినట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారికి నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా సురేందర్ సన్ని మాట్లాడుతూ మాదిగలలో అట్టడుగు స్థాయిలో ఉన్న నిజమైన నిరుపేదల పక్షాన నిలబడి, మాదిగ శక్తి సుస్థిర లక్ష్యాలకు అనుగుణంగా అన్ని వర్గాల ప్రజలతో మమేకమై రాజ్యాధికారంలో రావలసిన వాటాకొరకు పోరాడవలసిన అవసరం ఉందని నూతన కమిటీకి పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని సీనియర్ మాదిగ నాయకులు బొంకూరి రమేష్,బొంకూరి నర్సయ్య శాలువాతో సన్మానించారు.

## నేడు రైతు వేదికలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం

**ప్రజాపక్షం/ముత్తారం :** నేడు ముత్తారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉదయం 10 గంటలకు మండల బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశం ప్రధానంగా గ్రామాల్లోని చిన్నారుల సంక్షేమం,వారి హక్కుల పరిరక్షణపైఈ సమావేశం ఉంటుందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా చూడటం,వాటి వల్ల కలిగే అనర్థాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం.బడి బయట పిల్లలు పాఠశాలలకు వెళ్లకుండా ఇంట్లోనే ఉంటున్న, పనులకు వెళ్తున్న పిల్లలను గుర్తించి, వారిని తిరిగి బడిలో చేర్పించడం తోపాటు తదితర అంశాలపై మండల చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం జరుగుతుందన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు

## జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

ప్రజాపక్షం/జగిత్యాల : ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలను రోగులకు అందిస్తున్నట్లు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిలో గర్భిణీ మహిళలకు అనుసరించాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు, పోషకాహారం, నియమిత పరీక్షలు , ప్రసవానికి ముందస్తు ఏర్పాట్లపై అవగాహన సదస్సును నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ గర్భిణీ మహిళలు సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకోవడం, పోషకాహారం తీసుకోవడం వంటి అంశాలను పాటించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అలాగే సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా తల్లి మరియు శిశువు ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సుజాత, డిప్యూటీ DMHO జైపాల్ రెడ్డి, సూపరిండెంట్ కృష్ణ మూర్తి, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లనియోజకవర్గంలో రేపటినుంచి మక్కల కొనుగోలు కేంద్రాలు

ప్రజాపక్షం/మెట్‌పల్లి : కోరుట్ల నియోజకవర్గంలోని మూడు మండలాల్లో మక్కల కొనుగోలు కేంద్రాలు రేపటినుంచి ప్రారంభం కానున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు వేములవాడ శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి మార్క్‌ఫెడ్ ఎండిని కలిసి అత్యవసరంగా కొనుగోలు కేంద్రాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు.దీనిపై స్పందించిన మార్క్‌ఫెడ్ ఎండి వెంటనే అనుమతి మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.రేపు ఉదయం నుంచి మల్లాపూర్, కోరుట్ల, మెట్‌పల్లి మండలాల్లో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు.మంజూరుకు సహకరించిన వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కోరుట్ల నియోజకవర్గ రైతుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# బైక్ ర్యాలీతో సురభి నవీన్‌కు ఘన స్వాగతం

ప్రజాపక్షం/ మెట్‌పల్లి : బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా రెండవసారి బాధ్యతలు స్వీకరించిన అనంతరం సొంత ఊరు కోరుట్ల నియోజకవర్గానికి తొలిసారి విచ్చేసిన సురభి నవీన్ కుమార్‌కు నియోజకవర్గ బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి.మెట్‌పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ కోరుట్ల పట్టణంలోని ఆయన నివాసం వరకు కొనసాగింది. చివరి శ్వాస వరకు కాషాయం విడిచేది లేదని స్పష్టం చేశారు. తనపై నమ్మకంతో రెండోసారి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఘనంగా సన్మానించాయి.

# ఆత్మహత్యకు ప్రేరేపించిన భర్తకు 5 సంవత్సరాల జైలు శిక్ష

ప్రజాపక్షం/కోరుట్ల : కోరుట్ల పోలీస్ స్టేషన్ గతంలో తేదీ 22 08 2015.రోజున నమోదైన కేసు లో ఒక వ్యక్తికి 5 సం. ల. జైలు శిక్ష మరియు 2 వేల రూపాయల జరిమానా విధిస్తూ ఈ రోజు కోర్టు తీర్పు వెల్లడైంది.కేసు వివరాల్లోకి వెళ్తే :డొక్కా. దాదయ్య తండ్రి :మదర్, 50 సం. లు, బెడ బుడిగజంగం, గ్రా. శాంతినగర్, మెట్ పెల్లి పట్టణం, కోరుట్ల పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఇచ్చిన ఫిర్యాదు ఏమనగా, గత సుమారు 9 సం. ల, క్రితము ఆమె పెద్ద కూతురు లక్ష్మి కి చింతలవాడ, కోరుట్ల పట్టణానికి చెందిన గంధం స్వామి తండ్రి . లస్మయ్య, 38 సం. లు, బెడ బుడిగ జంగం, అను వ్యక్తితో గ్రామ ఇరువురి కుల పెద్ద మనుష్యుల సమక్షములో పెండ్లి చేశారు.తర్వాత లక్ష్మి మరియు స్వామి ల కాపురం విషయములో స్వామి తరచు మద్యం త్రాగి వచ్చి లక్ష్మి ను శారీరకముగా మరియు మానసికముగా వేధిస్తూ ఉండేవాడు, తద్వారా గతములో ఒకసారి లక్ష్మి ఆత్మహత్య ప్రయత్నం కూడా చేసింది. అయిన కూడా అదే మాదిరిగా స్వామి తరచు త్రాగి వచ్చి లక్ష్మి ను శారీరకముగా మరియు మానసికముగా వేధిస్తూ ఉండేవాడు. ఒక రోజు అనగా తేది : 21 08 2015 వ రోజున ఉదయం సుమారు 07.00 గం. కు, లక్ష్మి యొక్క భర్త వీపరీతముగా త్రాగిన మైకములో వచ్చి లక్ష్మి వద్ద నుండి రూ. లు. 600/ తీసుకోగా అట్టి డబ్బులు, కూలి వారికీ ఇవ్వాల్సినవి అని చెప్పిన కూడా బలవంతముగా గుంజుకొని, ఆమె ను వీపరీతముగా చేతులతో కొట్టి, నువ్వు చావే, చాస్తేనే పీడ పోతది అని, బెదిరించగ, లక్ష్మి అనునమే ఆమె భర్త ప్రవర్తనపై, బాధతో జీవితము పై వీరక్తి చెంది ఆమె భర్త తెచ్చిన డీజిల్ డబ్బ ను తీసుకొని, అందులో గల డీజిల్ ను ఆమె శరీరముపై పోసుకొగ, అదే సమయములో స్వామి కావాలనే అతని భార్య చావాలని, తన జేబులో నుండి ఒక లైటర్ ను ఇచ్చి, నిప్పంటించుకొని చావే అనగా, వెంటనే లక్ష్మి అట్టి లైటర్ తో నిప్పంటించుకొని కాలిపెట్టుకున్నది. తద్వారా కొద్ది సేపటికి ఇట్టి సంఘటనను గమనించిన చుట్టూ ప్రక్కల వారు లక్ష్మి ను 108 అంబులెన్స్ లో చికిత్స కోసం తరలించగా, ఆసుపత్రి లో చికిత్స పొందుతూ తేది. 21–08–2015 వ రోజున సాయంత్రం సుమారు 06.30 గం. కు, లక్ష్మి మరణించింది, ఈ కేసు లో కె. జగదీష్ సబ్ ఇన్స్పెక్టర్ కోరుట్ల FIR ఫైల్ చేసి, త్వరిత గతిన, విచారణ చేపట్టి, సంబంధిత సాక్షులను వీచారించి, నిందితుడిపై నేర నిరూపణ రుజువు కావడముతో వెంటనే స్వామి ను అరెస్ట్ చేసి, గౌరవ కోర్ట్ లో హాజరు పరచి, ఫైనల్ రిపోర్ట్ ను కూడా గౌరవ కోర్ట్ కు నమోదు చేయడం జరిగింది. అప్పటి కె.జగదీష్ సబ్ ఇన్స్పెక్టర్ కోరుట్ల, ప్రస్తుత మెట్ పెల్లి కోర్ట్ పి.పి సీ. హెచ్ ఆనంద్, ఎం. చిరంజీవి ,ఎస్ ఐ కోరుట్ల, కోర్ట్ పీసీ.వినోద్ లను కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.సురేష్ బాబు ప్రత్యేకముగా అభినందించినారు.

# అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంతం అన్నప్రాసన అక్షరాభ్యాసం కార్యక్రమం

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం,చిన్నారులకు అన్నప్రాసన,అక్షరాభ్యాసం కార్యక్రమంలో సర్పంచ్ కాశ అంజలి గంగాధర్ పాల్గొని ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శిశువులకు ఆశీర్వచనాలు అందిస్తూ ఆరోగ్య పరిరక్షణ పోషకాహారం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. గ్రామ బాలల సంక్షేమం పట్ల తమ కట్టుబాటును తెలియజేస్తూ అంగన్వాడి సిబ్బంది చేస్తున్న సేవలను అభినందించారు.ఈ కార్యక్రమలో గ్రామపంచాయతీ కార్యదర్శి



విక్రమ్,ఉపసర్పంచ్ మస్కం ఆంజనేయులు,ఎం ఎల్ హెచ్ పి మౌనిక,ఏఎన్ఎం లక్ష్మి , అంగన్వాడి టీచర్స్ లాల్ బీ, హరిత,ఆశలు మంగ,ఉమా, అంగన్వాడి ఆయా రాజమ్మ,తల్లులు పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడుగా గడ్డం సతీష్ ఎన్నిక

ప్రజాపక్షం /పెగడపల్లి : మండలంలోని లింగాపూర్ గ్రామ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా గడ్డం సతీష్, ఉపాధ్యక్షులుగా కాశెట్టి చిన్న రామయ్య, కోశాధికారిగా కాశెట్టి శ్రీనివాస్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాశెట్టి వీరేశం గారు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ కుల బాంధవులందరూ ఐకమత్యంతో ఉంటూ, సంఘం అభివృద్ధికి మరియు పేద విద్యార్థుల ఉన్నతికి తోడ్పడాలని కోరారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు నూతన అధ్యక్షులు గడ్డం



సతీష్ కృతజ్ఞతలు తెలుపుతూ, అందరి సహకారంతో కుల సంఘాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు మరియు మున్నూరు కాపు సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలుకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు

ప్రజాపక్షం/మెట్‌పల్లి : ఏప్రిల్ 8మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో AMC చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ, మొక్కజొన్న కొనుగోలు కార్యక్రమానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ, వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, AMC డైరెక్టర్లు మనల లింగారెడ్డి, సంగు గంగాధర్, పుల్లూరి నవీన్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతి, మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఖుతుబుద్దీన్ పాషా,ఇతర నాయకులు,వ్యవసాయ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లక్ష్మీ పూర్ గ్రామంలోని అంగన్వాడీ 2వ కేంద్రంలో బుధవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ జానకి ఆదేశాల మేరకు అంగన్వాడీ టీచర్ మానాల తిరుమల అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు విద్య, పౌష్టికాహారం, సామాజిక కార్యక్రమాలు అందిస్తున్న అంగన్వాడీ సేవలను ప్రశంసించారు. పిల్లలు, తల్లిదండ్రుల ఆనందం కోసం అన్నప్రాసన పాటలతో కూడిన విద్యను అందిస్తున్నారని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు స్వాతి,అంగన్వాడి టీచర్ మానాల తిరుమల ,ఆశా కార్యకర్త దుసమాడి లక్ష్మి , పాల్గొన్నారు .

# గొర్రెలు, కోళ్ల దొంగతనానికి పాల్పడిన నలుగురు యువకుల అరెస్ట్

## ఎస్ఐ చంద్రకుమార్

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : కనుకుల గ్రామానికి చెందిన నలుగురు యువకులు జల్సాలకు అలవాటు పడి గత వారం రోజులుగా సుల్తానాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో గొర్రెలు మరియు కోళ్ల దొంగతనాలు చేస్తున్నారు.దానిలో భాగంగాతేదీ 31.03.25 రోజున రాత్రి సమయంలో సుద్దాల గ్రామానికి చెందిన ఒజ్జె రాములు కి సంబంధించిన ఐదు గొర్రెలు మరియు అదేవిధంగా 06.04.26 రోజున రాత్రి సమయంలో చిన్నబొంకూర్ గ్రామంలో కల్వల లక్ష్మి రెడ్డి మరియు మిగతా ముగ్గురు రైతుల దగ్గర దాదాపు 20 కోళ్ల దొంగతనం చేయడం జరిగింది. దీనిపై కేసు నమోదు చేసిన అనంతరం దర్యాప్తు చేసి కనుకుల గ్రామానికి చెందిన నలుగురు యువకులు సిరిపురం రాకేష్,నూనె అఖిలాష్,గరిగంటి రాజకుమార్,ఒక మైనర్ అబ్బాయి ను అదుపులోకి తీసుకొని వారిని అరెస్టు చేశారు.వారి వద్ద నుండి దొంగతనానికి ఉపయోగించినటువంటి ఎర్టిగా వెహికల్ ను స్వాధీనం చేసుకొన్నారు.

# ఇంటి పన్నుపై శాతం రిబేట్

## పట్టణ ప్రజలకు మున్సిపల్ చైర్మన్ పిలుపు

ప్రజాపక్షం /మెట్‌పల్లి : పట్టణంలోని 26 వార్డుల ప్రజలు ఇంటి పన్ను చెల్లింపులపై రాష్ట్ర ప్రభుత్వం 5 శాతం రిబేట్‌ను అమలు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి తెలిపారు.మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 1 నుంచి 30వ తేదీ వరకు ఇంటి పన్నుపై 5 శాతం తగ్గింపు వర్తిస్తుందని చెప్పారు.ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని పన్నులు చెల్లించాలని కోరారు.పన్నులు చెల్లించడం ద్వారా మున్సిపల్ అభివృద్ధికి సహకరించిన వారవుతారని చైర్మన్ పేర్కొన్నారు.

# హిందూ సమ్మేళన కరపత్రం విడుదల

ప్రజాపక్షం/ధర్మపురి : ఈనెల 12న ధర్మపురి పట్టణంలో నిర్వహించనున్న హిందూ సమ్మేళన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని బుధవారం హిందూ సమ్మేళన సమితి సభ్యులు విడుదల చేసారు.ఈ సందర్భంగా సమ్మేళన సమితి అధ్యక్షులు ఇమ్మడి శ్రీనివాస్ మాట్లాడుతూ..హిందూ సమాజాన్ని జాగృతం చేస్తూ ఈనెల 12న స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాల ఆవరణలో నిర్వహించనున్న హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి,హిందూ సమ్మేళన సమితి భాద్యులు కొంక సుధీర్,ఉప్పుల రాకేష్, పిన్న శ్రీనివాస్, పూదరి పవన్,శివసాయి,నాయకులు వేముల రాజేష్,జక్కు రవీందర్,చీపిరిశెట్టి రాజేష్, సంగి నర్సయ్య,రంగు లక్ష్మీ నరహరి,పిల్లి శ్రీనివాస్, లవన్,సాంబమూర్తి,భీంరాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ధండి గ్రామంలో చలివేంద్రం ప్రారంభం

ప్రజా పక్షం /ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్ధండి గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతి ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ కల్లెడ గంగాధర్ ప్రారంభించారు. ఈ చలివేంద్రాన్ని గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని సర్పంచ్ కల్లెడ గంగాధర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తెడ్డు రాజరెడ్డి, వార్డు సభ్యులు కల్లెడ నవీన్, గుర్రాల జ్యోతి, కోరిపెల్లి లక్ష్మి, దేశెట్టి రాజేందర్,సాన గంగరెడ్డి, కల్లెడ సరస్వతి,గుజ్జరి సుభాష్,కల్లెడ శ్రీనివాస్,కార్యదర్శి మనోజ్,కరోబార్ రతన్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పలువురి మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని వివిధ గ్రామాలల్లో మరణించిన పలు కుటుంబాలను బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి ,ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్ పరామర్శించారు .మండలంలోని లక్ష్మీ పూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడప వెంకన్న ,రంగధాముని పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గుర్రం మల్లారెడ్డి భార్య సత్తవ్వ,గుంజపడుగు గ్రామానికి చెందిన పురాణం లక్ష్మక్క ,మోతే పోచవ్వ వివిధ కారణాలతో మృతి చెందారు. విషయంట తెలుసుకున్న ,మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి వారి వారి ఇళ్లకు వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు . చనిపోయిన వారి చిత్రపటాల వద్ద ,మండల అధ్యక్షులు నిశాంత్ రెడ్డి,ఏఎంసి చైర్మన్ సంతోష్ పూలు వేసి నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కాసం రాజశేఖర్, జెల్ల అఖిలఅనిల్, ఉపసర్పంచ్ సంగెం తిరుపతి, నాయకులు రెవెళ్ళ సత్యనారాణ గౌడ్, గడప రవి, సత్యనారాణ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజారెడ్డి, ముస్కు రాజరెడ్డి ,పస్తం నారాయణ, కస్తూరి హరికిరన్ రెడ్డి, తూర్పతి అంజి, చెవులమద్ది గంగాధర్ పాల్గొన్నారు.

## తరగతి గది ప్రారంభం

**ప్రజాపక్షం/ముప్కాల్:**మండలంలోని వెంచిర్యాల్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల తరగతి గదిని ఎంఈఓ గంగారాం, సర్పంచ్ రాజమణి శ్రీనివాస్ సమక్షంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యూనిఫామ్, టై, బెల్ట్, షూస్ అందజేశామన్నారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ రెంజర్ల ప్రధానోపాధ్యాయులు జక్కుల రవికుమార్, వెంచిర్యాల్ ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు స్వరూప, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, ఉపసర్పంచ్ అన్నపూర్ణదేవి, ఎపిపిసి చైర్మన్ పద్మ, ఉపాధ్యాయ బృందం, గ్రామపెద్దలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ బిజెపి పట్టణ అధ్యక్షుడి రాజీనామా

**ప్రజాపక్షం/ కాగజ్ నగర్ :**కాగజ్ నగర్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కె. శివకుమార్ తన పదవికి రాజీనామా చేశారు. అనివార్య కారణాలు, సంస్థాగత లోపాల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ప్రకటించారు. మాజీ సైనికుడైన శివకుమార్ గతంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. పార్టీ సిద్ధాంతాలు, హిందూ ధర్మంపై నమ్మకంతో బిజెపిలో చేరిన తనకు పార్టీ నాయకత్వం పట్టణ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిందని గుర్తు చేశారు. క్రమశిక్షణ గల కార్యకర్తగా పార్టీ బలోపేతానికి, కార్యకర్తల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశానని తెలిపారు. పదవికి రాజీనామా చేసినప్పటికీ పార్టీ ప్రాథమిక సభ్యత్వంలో కొనసాగుతానని శివకుమార్ స్పష్టం చేశారు. చివరి శ్వాస వరకు దేశం, ధర్మం కోసం పోరాడుతానని వెల్లడించారు. తన పదవీ కాలంలో సహకరించిన జిల్లా నాయకత్వానికి, కార్యకర్తలకు, పట్టణ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీస్‌స్టేషన్ నిర్మాణం కోసం భూమిపూజ

**ప్రజాపక్షం/ముప్కాల్:** మండల కేంద్రంలో నూతన పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణానికి గాను బుధవారం ముగ్గు పోసి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్సై కిరణ్‌పాల్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు కట్ట మహేష్, సర్పంచ్ కొమ్ముల సాయమ్మ, ఉపసర్పంచ్ చిన్నయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు సౌకర్యాల కల్పన

**ప్రజాపక్షం/ తిర్యాని:**నాయకగూడ గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనుల ప్రదేశంలో కూలీలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు సర్పంచ్ ఎదుల సుమలత తెలిపారు. బుధవారం ఉప సర్పంచ్ పవన్ కుమార్‌తో కలిసి ఆమె పనులను పరిశీలించారు. ఎండల తీవ్రత దృష్ట్యా కూలీల రక్షణ కోసం తాడిపత్రి కవర్లతో నీడను ఏర్పాటు చేయడంతో పాటు, వారికి మెడికల్ కిట్లు, తాగునీటి సౌకర్యం కల్పించారు. కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పవన్ కుమార్, సెక్రటరీ శ్రీలత, ఫీల్డ్ అసిస్టెంట్ పంది శ్రీనివాస్, వార్డు సభ్యులు, మేట్లు, కూలీలు పాల్గొన్నారు.

## కుంటాల జలపాతం వద్ద నిరుపయోగంగా పర్యాటక వసతులు

**ప్రజాపక్షం/ నేరడిగొండ:**తెలంగాణ నయాగారగా పేరుగాంచిన కుంటాల జలపాతం వద్ద పర్యాలకుల సౌకర్యార్థం లక్షల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులు వృథాగా మారుతున్నాయి. అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యాటకుల విడిది కోసం నిర్మించిన గెస్ట్ హౌస్‌లు, రైన్ టెంట్లు ఇప్పటికీ అందుబాటులోకి రాకపోవడంతో పర్యాటకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో ఉన్న ఈ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి పలు నిర్మాణాలు చేపట్టినప్పటికీ, అవి పూర్తిస్థాయిలో వినియోగంలోకి రాలేదు. ముఖ్యంగా లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన రైన్ టెంట్లకు రక్షణ గోడ లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. అటవీ ప్రాంతం కావడంతో విష సర్పాలు, వన్యప్రాణుల భయం పోంచి ఉందని, భద్రత లేని కారణంగా పర్యాటకులు వీటిని అద్దెకు తీసుకోవడానికి వెనకాడుతన్నారని తెలుస్తోంది. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు స్పందించి, తక్షణమే రక్షణ గోడ నిర్మించి ఈ వసతులను అందుబాటులోకి తీసుకురావాలని పర్యాటకులు కోరుతున్నారు. తద్వారా పర్యాటక రంగానిక ఊతం లభించడమే కాకుండా, ప్రభుత్వానికి కూడా ఆదాయం పెరుగుతుందని వారు పేర్కొంటున్నారు.



## తాటిపల్లిలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/ కౌటాల :**తాటిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని తుమ్మిడేవాడ నుండి పాతవాడ వరకు రూ.15 లక్షల నిధులతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ బడిగే సంతోష్ ప్రారంభించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన 360 మీటర్ల రోడ్డు పనులను ఎమ్మెల్సీ దండే విఠల్ ప్రత్యేక చొరవతో మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించిన ఎమ్మెల్సీకి ఈ సందర్భంగా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ డోంగ్రే కేశవ్ రావు, వార్డు సభ్యులు చాప్లే తిరుపతి, ఆలోనే సాగరిక, కవిత, భండు, అరవింద్, సెంద్రే కాళిదాస్, సునీత, మాజీ ఎంపిటిసి రాందాస్ రావుత్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గావుడే హనుమంతు, గ్రామ పెద్దలు భోయర్ దివాకర్, సందీప్, ఏల్ములే దత్తు పాల్గొన్నారు.



## పూలే జయంతి వేడుకలను విజయవంతం చేద్దాం

**ప్రజాపక్షం/నిజామాబాద్:** మహాత్మాజ్యోతిబా పూలే 200 జయంతి వేడుకలు ఈనెల 11 న విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు నరాల సుధాకర్ కోరారు. బుధవారం నగరంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో అన్ని కుల సంఘాల నాయకులతో సభ సన్నాహక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారిక పూర్వకంగా నిర్వహిస్తుందన్నారు. మొదట ఉదయం 9 గంటలకు హనుమాన్ జంక్షన్ వద్ద విగ్రహాల పార్కులో మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించటం జరుగుతుందన్నారు. ఆ తర్వాత ఉదయం 11 గంటలకు దుబ్బ మున్నూరుకాపు సంఘంలో ప్రభుత్వ అధికారిక సభ కార్యక్రమం కలదని, ఈ రెండు కార్యక్రమాల్లో బీసీ బిడ్డలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సుధాకర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సుధాకర్‌తో పాటు ఆంజనేయులు, రవీందర్, శంకర్, చంద్రకాంత్, వాసంజయ, స్వామి, శ్రీనివాస్, సాయిబసవ, విజయ్, రవి, పోతన్న, కర్క రమేష్, అపర్ణ, రేఖ, గంగాధర్, సంజీవ్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**ప్రజాపక్షం/జన్నారం:** ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ సమక్షంలో జన్నారం మండలం తొమ్మిది గుడిసెల పల్లెకు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం ఉట్నూర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విధానాలకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు నూతన కార్యకర్తలు వెల్లడించారు. పెరిక సంఘం మండల అధ్యక్షులు కానుగంటి శివలింగు నేతృత్వంలో ఈ చేరికలు జరిగాయి. కార్యక్రమంలో మాజీ ప్యాక్స్ చైర్మన్ అల్లం రవి, మాజీ సర్పంచ్ అల్లం వెంకటరాజం, కానగంటి రాజన్న, కోడి ప్రభాకర్, ఉప సర్పంచ్ మామిడిశెట్టి విలాస్, వార్డు సభ్యులు మామిడిశెట్టి మౌనిక, మగ్గడి సురవ్వ, కోడి పుష్పలత, రడపక నరేష్, నాయకులు తీగుట్ల లింగన్న, మగ్గిడి రమేష్, పంచేర్పుల మహేష్, రాజేష్, రవి, కొట్టే తిరుపతి, తోకల రాజన్న, మామిడిశెట్టి పుల్లయ్య, సబ్బు నర్సయ్య, ముత్తె రవి పాల్గొన్నారు.



## షార్ట్ సర్క్యూట్‌తో మొక్కజొన్న పంట దగ్ధం

**ప్రజాపక్షం/ నేరడిగొండ:**నేరడిగొండ మండలంలోని వడూర్ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఓ రైతుకు భారీ నష్టం వాటిల్లింది. గ్రామానికి చెందిన రైతు కడారి రాములు తనకున్న ఎకరం న్నర భూమిలో మొక్కజొన్న సాగు చేశారు. పంట చేతికి రావడంతో కోత కోసి కుప్పలు వేశారు. అయితే పొలంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగి మొక్కజొన్న కుప్పలకు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో సుమారు 15 క్వింటాళ్ల మొక్కజొన్న పూర్తిగా కాలి బూడిదైందని, సుమారు 40వేల రూపాయల నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. చేతికొచ్చిన పంట కళ్లముందే కాలిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని, ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని రైతు కోరారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్

**ప్రజాపక్షం/నిజాంసాగర్:**మహ్మద్‌నగర్ మండలంలోని బూర్గుల్ గ్రామ సర్పంచు గజ్జల జీవన్ బుధవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. గత సర్పంచు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు లేక ఇండిపెండెంట్‌గా పోటీ చేసి సర్పంచుగా గెలిచిన జీవన్ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితుడై కాంగ్రెస్‌లో చేరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లిఖార్జున్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీంధర్‌రెడ్డి, సర్పంచు గంగి రమేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎడపల్లి తైబజార్ వేలం పాట రూ 5.88లక్షలు



**ప్రజాపక్షం/ఎడపలి:**ఎడపల్లి మండల కేంద్రంలోని వారాంతపు సంత తైబజార్ కు గ్రామ పంచాయతీ కార్యాలయంలోని ఆవరణలో బుధవారం సెక్రెటరీ నాగరాజు గౌడ్, సర్పంచ్ కందగట్ల రాంచందర్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. ఇటీవల నిర్వహించిన వేలం పాటలో తై బజార్ దక్కించుకున్న వ్యక్తి వేలంపాట ధర మొత్తంలో 1/4భాగం చెల్లించక పోవడంతో తిరిగి వేలం పాటను నిర్వహించారు. ఈ మేరకు నవీపేట్‌కు చెందిన మొహమ్మద్ మజారోద్దీన్ ఐదు లక్షల 88వేల రూపాయాలకు వేలం పాటలో తైబజార్‌ను దక్కించుకున్నాడు. బుధవారం నిర్వహించిన వేలం పాటలో కాంట్రాక్టర్లు పోటాపోటీగా వేలం పాటలో పాల్గొనగా ఐదు లక్షలు 88వేలకు మొహమ్మద్ మజారోద్దీన్ టెండర్‌ను దక్కించుకున్నారు. ఈ తైబజార్ 12నెలలు మత్రమే అని కార్యదర్శి నాగరాజు తెలిపారు.

## ఖిరిడి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు దుస్తుల పంపిణీ

**ప్రజాపక్షం/ వాంకిడి :**వాంకిడి మండలం ఖిరిడి అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు బుధవారం నూతన దుస్తులను పంపిణీ చేశారు. అంగన్‌వాడీ టీచర్ జాడే లీంబునా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులకు కొత్త బట్టలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల సర్వతోముఖాభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతగానో దోహదపడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారుల విద్యతో పాటు వారి ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ సిబ్బంది చొరవను గ్రామస్తులు ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా సేడ్మాకి ప్రేమలత, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాతా శిశు కేంద్రాన్ని మహత్తరంగా తీర్చిదిద్దండి

**ప్రజాపక్షం/కరీంనగర్:**కరీంనగర్ మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని మరింత మహత్తరంగా తీర్చేదిద్దాలని ఇందుకు వైద్యాధికారులు వైద్య నిపుణులు సిబ్బంది కష్టపడి పని చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా చిన్నారులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో బుధవారం నిర్వహించిన సేఫ్ మదర్స్ డే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాతా శిశు కేంద్రంలో అన్ని విభాగాలను సందర్శించారు. ఏ ఇబ్బంది వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మొత్తానికి కరీంనగర్ మాత శిశు ఆరోగ్య కేంద్రం అంటే చిన్నారుల వైద్య సంరక్షణ విషయంలో మంచి గుర్తింపు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు మాతా శిశు ఆరోగ్య కేంద్రం వైద్య నిపుణులు అందరూ కష్టపడి పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. చిన్నారుల వైద్య సంరక్షణ చర్యలకు సంబంధించి సౌకర్యాలు, సదుపాయాలు ఇతరత్రా అధునాతన పరికరాలు అందించే విషయంలో ఏ సహాయం కావాలన్నా అందిస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మొత్తానికి చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా వైద్య బృందం కృషి చేయాలని సూచించారు. చిన్నారులు వారి తల్లిదండ్రులతోనూ వైద్య సేవల విషయంలో కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ కృష్ణ ప్రసాద్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి మెడికల్ సూపరింటెంట్ జి వీరారెడ్డి, ఏఆర్ ఎంఓ నవీనా, సుధాకర్, డిప్యూటీ సూపరింటెంట్ ఉదయ్ ఆదిత్య గైనకాలజిస్టు పిల్లల వైద్య నిపుణులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య...

**ప్రజాపక్షం/వీర్నపల్లి:**ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని వీర్నపల్లి పీఎంశ్రీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజిత అన్నారు. మండల కేంద్రంలో బుధవారం పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల అధికారులతో కలిసి ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలోని వసతులు, విద్యార్థుల ప్రగతికి సంబంధించిన వాల్ పోస్టర్లు, కర పత్రాలను ఆవిష్కరించి, గ్రామంలోని ప్రధాన వీధుల గుండా విద్యార్థులతో కలిసి ర్యాలీ తీశారు. ప్రభుత్వ బడుల్లో అమలవుతున్న విద్యా విధానాలు, విద్యార్థులకు అందుతున్న పథకాలను తల్లిదండ్రులకు వివరించారు. ప్రజల భాగాస్వామ్యంతోనే ప్రభుత్వ బడులు బలోపేతం అవుతాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి ఉన్నతికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముక్తార్ పాషా, ఎంపీడీఓలు బీరయ్య, సత్తయ్య, ఎంఈఓ శ్రీనివాస్, ఎస్సై లక్ష్మ ణ్, సెస్ డైరెక్టర్ మల్లేశం, ఉప సర్పంచ్ నరేష్, మాజీ ఎంపీటీసీ అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ స్వర్ణలత, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధాన్యం కుప్పలపై కోతుల దండయాత్ర.. ఆవేదనలో అన్నదాతలు

**ప్రజాపక్షం/ఎడపలి:**అహోరాత్రులు కష్టపడి పండించిన పంటను ఇంటికి చేర్చుకుందామనుకుంటున్న రైతులకు కోతుల రూపంలో కొత్త కష్టం వచ్చి పడింది. ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో కోతుల బెడద తీవ్రరూపం దాల్చింది. నిన్నటి వరకు ఇళ్లపై పడి హంగామా చేసిన వానర సైన్యం, ఇప్పుడు నేరుగా కల్లాల్లో ఆరబోసిన ధాన్యం కుప్పలపై పడి వీరంగం సృష్టిస్తున్నాయి.



**ఇళ్ల నుంచి కల్లాల వరకు.. అంతా కల్లకల్లోలం..**

గత కొంతకాలంగా మండలంలోని గ్రామాల్లో కోతులు ఇళ్లలోకి చొరబడి వస్తువులను చిందరవందర చేయడం, తినుబండారాలను ఎత్తుకెళ్లడం వంటి పనులతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఎదురు తిరిగిన వారిపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. అయితే ఇప్పుడు వీటి దృష్టి పంట నూర్పిడి చేసి ఆరబోసిన ధాన్యంపై పండటంతో రైతులు లబోదిబోమంటున్నారు.

**టార్పాలిన్లు చింపుతూ.. ధాన్యం వృథా చేస్తూ...**

ముఖ్యంగా ఠాణాకలాన్ గ్రామ శివారులోని కల్లాల్లో కోతుల హంగామా వర్ణనాతీతంగా ఉందని రైతులు వాపోతున్నారు. ఆరబోసిన ధాన్యం కుప్పలపై కోతులు గుంపులుగా చేరి ధాన్యాన్ని చెల్లాచెదురు చేస్తూ ధాన్యంను వృథా చేస్తున్నాయి. కాల వర్షం వల్ల ధాన్యం తడవకుండా కప్పి ఉంచి టార్పాలిన్ కవర్లను కోతులు తమ గోళ్లతో పళ్లతో కోసి ముక్కలు చేస్తున్నాయి. ఒకవైపు ఆకాశం మేఘావృత్తమై ఉన్న తరుణంలో, కోతులు టార్పాలిన్లను చింపి వేయడంతో వర్షం వస్తే ధాన్యం తడిసి ముద్దవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

**అధికారులు స్పందించాలి...**

ఆరుగాలం శ్రమించి పండించిన పంట కళ్లముందే నాశనమవుతుంటే ఏం చేయలో దిక్కుతోని స్థితిలో ఉన్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కల్లాల వద్ద కాపలా ఉన్నా కోతులు గుంపులుగా వస్తుండటంతో వాటిని తోలడం సాధ్యం కావడం లేదని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు, స్థానిక యంత్రాంగం స్పందించి కోతుల బెడద నుంచి తమను తమ పంటను కాపాడాలని ఠాణాకాలాన్ గ్రామ రైతులు, పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/ జన్నారం :**జన్నారం మండలంలో ఉత్తమ సేవలు అందించిన 108 సిబ్బందికి రాష్ట్ర స్థాయి అవార్డులు దక్కడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అత్యవసర సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడుతున్న ఈఎంటి కిషన్, పైలట్ రఫీక్ లకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పురస్కారాలను ప్రకటించింది. ఈ సందర్భంగా జన్నారం మండల కాంగ్రెస్ నాయకులు వారిని శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఆపదలో ఉన్నవారికి తక్షణ సాయం అందిస్తూ వీరు చేస్తున్న కృషి ఎందరికో ఆదర్శమని నాయకులు కొనియాడారు. నిస్వార్థంగా సేవలందిస్తూ మండలానికి మంచి పేరు తెచ్చారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఉమర్ షరీఫ్, తహసీల్దార్ రామ్మోహన్ రావు, ఏఎంసి వైస్



చైర్మన్ సయ్యద్ ఫసీఉల్లా, మాజీ ఎంపిటిసి ఎం.డి. రియాజుద్దీన్, ఎఎంసి మాజీ డైరెక్టర్ ఎం.ఎ. రజ్జాక్, పొనకల్ వార్డ్ మెంబర్ మొహ్సిన్ షా ఖాన్, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ సాధుపాష, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి సోహెల్ షా, నాయకులు మౌలానా నర్సింగరావు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకాకుంటే కార్యాలయాల ముట్టడి

**ప్రజాపక్షం/ఎడపల్లి:**బోధన్ నియోజకవర్గంలోని వరి కోతలు ప్రారంభమై 15రోజులు గడుస్తున్నరా.. ప్రభుత్వం ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించపోవడంపై బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రామచందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ ఉదాసీనతను ఎండగట్టారు. నియోజకవర్గంలో కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాంచందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే అదనుగా భావించిన మద్య దళారులు రంగ ప్రవేశం చేసి మద్దతు ధర కంటే తక్కువకు ధాన్యం అడుగుతున్నారని విమర్శించారు. కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు అమ్ముకోలేక, అమ్ముకుంటే నష్టపోతామన్న భయంతో రైతులు సతమతమవుతున్నారని ఆయన పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని రాంచందర్ డిమాండ్ చేశారు. వెంటనే



కొనుగోలు కేంద్రాలను తెరవాలని, లేనిచో అన్నదాతల ఆగ్రహానికి గురికా తప్పదన్నారు. గురువారం లోగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకుంటే నియోజకవర్గంలో అన్ని మండల కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాలయాలను బీజేపీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ముట్టడిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, రైతులు పాల్గొని ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.

## పిఎడి విషయంలో డయాబెటిక్ బాధితులకు అవగాహని అవసరం

### యశోద హైటెక్ సిటి వైద్యులు శ్రీకాంత్ రాజు

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** డయాబెటిక్ రోగుల్లో కాళ్ళకు రక్తప్రసరణ తగ్గడం పిఎడిపై అత్యంత అవగాహణ అవసరమని హైదరాబాద్ హైటెక్‌సిటి యశోద ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ వాస్క్యులర్ సర్జన్ ఎండోస్కులర్ సర్జన్, క్లీనికల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.శ్రీకాంత్ రాజు అన్నారు. గురువారం మంచిర్యాల లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వైద్యులు మాట్లాడుతూ, డయాబెటిస్ ఉన్న వారిలో పిరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పిఎడి) సమస్య వేగంగా పెరుగుతోందని, డయాబెటిక్ రోగులలో ఈ సమస్య తీవ్రంగా ఉండి చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. నరాల సమస్య కారణంగా కొందరిలో నొప్పి తెలియకపోవచ్చని హెచ్చరించారు. సకాలంలో కాళ్ళ రక్తపోటు పరీక్ష, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందే గుర్తించి చికిత్స చేయవచ్చన్నారు. ప్రతి రోజు పాదాలను పరిశీలించడం, గాయాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహాలు తీసుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. ముందస్తు అవగాహణ , సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించుకోవచ్చని ఇలాంటి రోగులకు తాము యశోద ఆసుపత్రులలో అధునాతన వైద్యచికిత్సలను అందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ పాలకుర్తి నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా మానాల మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :**రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో  కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈస ందర్భంగా ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని, మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకెట రవి, నాయకులు గణేష్ గౌడ్, నిమ్మ రాజేంద్రప్రసాద్, ప్రవీన్, నల్ల సాయి, ముత్యాల చంద్రకాంత్‌రెడ్డి, సంపంగి నాగరాజు, జగదీష్, అబ్దుల అజార్, అరవింద్ పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సియం రిలీఫ్‌ఫండ్

### కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముస్కే శ్రీనివాస్

**ప్రజాపక్షం / హుజురాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సియం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ జగన్నాథపురం గ్రామ శాఖ అధ్యక్షుడు ముస్కే శ్రీనివాస్ అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 26వేల రూపాయల విలువైన చెక్కును లబ్దిదారు పంజాల రాణికి బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పెండ్యాల కుమారస్వామి, ఆరెపల్లి సమ్మయ్య, ఆరెపల్లి చిరంజీవి, మాజీ ఉప సర్పంచులు ఆరెపల్లి సమ్మయ్య, ఆరెపల్లి రమేష్, మాజీ వార్డు సభ్యులు పెండ్యాల భాస్కర్, పెండ్యాల సామేల్, బండి కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మధు, శ్రీనివాస్ రెడ్డి, జిఎస్ రెడ్డి, మాటూరి శ్రీనివాస్, శివరాత్రి మల్లయ్య, ఆరెపల్లి ఎల్లయ్య, సంపత్, పెండ్యాల పోలు, ఆరెపల్లి కళ్యాణ్, ఎస్‌డి హుస్సేన్, ఎస్‌డి కరీం, మేకల రాజు, కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ నాయకులు పంజాల అభిలాష్, పెండ్యాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్‌పాల్స్ హైస్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**కరీంనగర్ పట్టణంలోని వావిలాలపల్లి లోగల సెయింట్‌పాల్స్ హైస్కూల్‌లో 40 వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. చైర్మన్ రాజ్ కుమార్, ప్రిన్సిపాల్ కరెస్పాండెంట్ లీనా ప్రియదర్శినిలు దీప ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విధ్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, నాటికలు ప్రేక్షకులు ఆకట్టుకున్నాయి. ప్రతి ప్రదర్శనలో విధ్యార్థుల ప్రతిభ, కృషి, శిక్షణ స్పష్టంగా ప్రతిబింబించింది. ముఖ్య అతిధులుగా కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. విధ్యార్థులు విద్యతో పాటు విలువలను అలవరచుకోవాలని సూచించారు. కార్పోరేటర్లు బండారి వేణు, పర్వతం మల్లేశం, ఒంటెల సత్యనారాయణ, గంట శ్రీనివాస్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ మల్యాల సుజిత్ కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు న్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళనిర్మాణం వేగవంతం చేయండి..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం వేగవంతం చేయండని ఎల్లారెడ్డిపేట లబ్దిదారులకు సర్పంచుల ఫోరం అద్యక్షులు దొమ్మాట నర్సయ్య సూచించారు.బుధవారం  ఆయన మీడియా సమావేశం మాట్లాడారు.మండలంలో నూతనంగా నూట యాభై ఒకటి ఇళ్ళు మంజూరు అయ్యాయని అర్హులైన నిరుపేదలకు కూడు,గూడు,గుడ్డ కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు.మే నెలలో రెండో విడత ఇళ్ళు మంజూరు అవుతాయని లబ్దిదారులు ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## నూతన ఎంఈఓకి డిటిఎఫ్ సన్మానం

**ప్రజాపక్షం/చొప్పదండి:**మండల విద్యాధికారిణిగా పదవీ బాద్యతలు చేపట్టిన జి.జ్యోతిని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ ఆద్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. మానవ వనరుల కేంద్రంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పలు విద్యా విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉత్కం వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సముద్రాల అంజయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యుడు గౌడ వెంకటస్వామి, ఎండి షరీఫ్ తదితరులున్నారు.

## అంకిత భావంతో చదివితే విజయం

ప్రిన్సిపాల్ డాక్టర్ టి.పెద్దన్న

**ప్రజాపక్షం/మోర్తాడ్** : విద్యార్థులు అంకిత భావంతో చదివితే తప్పనిసరిగా విజయం సిద్ధిస్తుందని మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.పెద్దన్న అన్నారు. ఆయన నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థులకు ఫేర్‌వెల్ పార్టీని ప్రిన్సిపాల్ డాక్టర్ టి.పెద్దన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం పెద్దన్న మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి మంచి పేరు తేవాలని కోరారు. విజయం అన ఏది ఒకరోజులో వచ్చేది కాదని అది నిరంతరరం అంకిత భావంతో కష్టపడితే సిద్ధిస్తుందని అన్నారు. విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తేనే మేలు

**ప్రజాపక్షం/ తిర్యాని** : ఎండాకాలంలో ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించడం ద్వారానే వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని మంగి గ్రామ సర్పంచ్ వినోద్ సూచించారు. తిర్యాని మండలం మంగి గ్రామపంచాయతీలో బుధవారం ప్రజలకు ఎండల తీవ్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో డీహైడ్రేషన్, జ్వరాలు, చర్మ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. శుభ్రమైన నీరు తాగడం, తేలికపాటి ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృ ద్ధులు ఎండల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో ఇం టింటికి తిరిగి తాగునీటి నిల్వ విధానం, దో మల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లలిత, ఆశా కార్యకర్తలు మాడవి ధనలక్ష్మి , సుశీల, జైతూబాయి, హంసబాయి, పార్వతిబాయి, జ్యోతి పాల్గొన్నారు.

## విద్యార్థుల నమోదు పెంచాలి: అంబడి సత్తన్న



**ప్రజాపక్షం/ జన్నారం** : వచ్చే విద్యా సంవత్సరానికి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచాలని ప్రధానోపాధ్యాయులు అంబడి సత్తన్న కోరారు. జన్నారం మండలంలోని ధర్మారం ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం తల్లిదండ్రుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని, విద్యార్థుల సంఖ్య పెంపునకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. అనంతరం సర్పంచ్ ఆత్రం గోదావరి మాట్లాడుతూ పాఠశాల మైదానంలో మొరం పోయించడంతో పాటు, విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుర్గం మహేందర్, పంచాయతీ సెక్రటరీ జలంధర్, వార్డు సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బంబార పంచాయతీలో డిపిఒ తనిఖీ




**ప్రజాపక్షం/ వాంకిడి** : వాంకిడి మండలంలోని బంబార గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయానికి సంబంధించిన పలు రిజిస్టర్లను పరిశీలించి, రికార్డుల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పథకాల అమలు, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్న ఆయన.. రికార్డులన్నీ సక్రమంగా ఉండాలని, వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కార్యదర్శి ధర్మయ్యను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటించాలని, నిబంధనల ప్రకారం పనులు కొనసాగాలని సూచించారు. అనంతరం డిపిఒ భిక్షపతి, ఎంపిఒ ఖాజా అజీజుద్దిన్‌ను సర్పంచ్ బెండారే కృష్ణాజీ, ఉపసర్పంచ్ జాడి సంతోష్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెండారే కృష్ణాజీ, ఉపసర్పంచ్ సంతోష్, పంచాయతీ కార్యదర్శి ధర్మయ్య పాల్గొన్నారు.

# పూలే జయంతి వేడుకలను విజయవంతం చేద్దాం



**ప్రజాపక్షం/నిజామాబాద్:** మహాత్మాజ్యోతిబా పూలే 200 జయంతి వేడుకలు 11 న విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు నరాల సుధాకర్ కోరారు. బుధవారం నగరంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో అన్ని కుల సంఘాల నాయకులతో సభ సన్నాహక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారిక పూర్వకంగా నిర్వహిస్తుందన్నారు. మొదట ఉదయం 9 గంటలకు హనుమాన్ జంక్షన్ వద్ద విగ్రహాల పార్కులో మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించటం జరుగుతుందన్నారు. ఆ తర్వాత ఉదయం 11 గంటలకు దుబ్బ మున్నూరుకాపు సంఘంలో ప్రభుత్వ అధికారిక సభ కార్యక్రమం కలదని, ఈ రెండు కార్యక్రమాల్లో బీసీ బిడ్డలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సుధాకర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సుధాకర్‌తో పాటు ఆంజనేయులు, రవీందర్, శంకర్, చంద్రకాంత్, వాసంజయ, స్వామి, శ్రీనివాస్, సాయిబసవ, విజయ్, రవి, పోతన్న, కర్క రమేష్, అపర్ణ, రేఖ, గంగాధర్, సంజీవ్ పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి



**ప్రజాపక్షం/ కాగజ్ నగర్** : ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల పట్ల అధికారుల నిర్లక్ష్యం సరికాదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ విమర్శించారు. కాగజ్‌నగర్ మండలంలోని సీతనగర్ గ్రామంలో బుధవారం ఆయన కూలీలతో మాట్లాడారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి కనీస సౌకర్యాలు కల్పించకపోవడం అమానుషమని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల లేమితో కూలీలు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది చేసిన పనులకు సంబంధించిన కూలి డబ్బులు ఇప్పటికీ చెల్లించకపోవడం దారుణమన్నారు. తక్షణమే బకాయిలు విడుదల చేయడంతో పాటు సౌకర్యాలు మెరుగుపరచాలని ఆనంద్ కుమార్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కష్టపడి పనిచేసే పేద కూలీల విషయంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూలీలు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# మంచినీటి ప్లాంటు ప్రారంభం



**ప్రజాపక్షం/బాల్కొండ** : మండల కేంద్రంలోని కెజిబివి విద్యార్థులకు ఆర్ఒ ప్లాంటును బుధవారం ప్రారంభించినట్లు ఎంఇఒ బట్టు రాజేశ్వర్ తెలిపారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాదాత, క్రీడా దాత ఏనుగు దయానందరెడ్డి సహకారంతో ప్రారంభించామని ఆయన సేవలను కొనియాడుతూ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఇఒ, ప్రత్యేకాధికారిని భవాని మాట్లాడుతూ పాఠశాలకు గతంలో డెస్క్ బెంచీలను సైన్స్ ల్యాబ్‌ను స్పోర్ట్స్ మెటీరియల్‌ను, దుస్తులను అందించామన్నారు. వెంటనే విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని ఆర్ఓ ప్లాంట్‌ను పంపించటంనిజంగా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో భూదేవి ట్రస్ట్ సభ్యులు గణేష్, పిడి రాజ్‌కుమార్, స్పెషల్ ఆఫీసర్ భవాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలతో ఉద్యమ నిర్మాణం సులభం




**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్** : సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్యపరిచి పోరాటాలను నిర్మించడం సులభతరమని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షులు పోతుల కిష్టయ్య అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో బుధవారం ఆయన రాష్ట్ర మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా కిష్టయ్య మాట్లాడుతూ 10, 11 తేదీలలో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ఏడో మహాసభలు జరగనున్నట్లు తెలిపారు. నాడు శ్రీకాకుళం, గోదావరి లోయ రైతాంగ పోరాటాల నుండి తెలంగాణ ఉద్యమాల వరకు డప్పు దరువులు, పాటలతో అరుణోదయ ప్రజలను చైతన్యపరిచిన చరిత్ర ఉందన్నారు. గత ఉద్యమాలను సమీక్షించుకుని, భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోవడమే ఈ మహాసభల ప్రధాన లక్ష్యమని కిష్టయ్య పేర్కొన్నారు. సింగరేణి పారిశ్రామిక ప్రాంతంలోని విప్లవ కళాకారులు తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గరికపాటి రాజారావు, కానూరు వెంకటేశ్వరరావు వంటి అమర కళాకారుల ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు సునర్కార్ శేఖర్, జిల్లా నాయకులు బండారి రాజు, పులి మొగిలి, సతీష్, రమేష్ పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించిన కలెక్టర్



**ప్రజాపక్షం/నిజామాబాద్** : నగరంలోని కంఠేశ్వర్‌లో నూతనంగా నెలకొల్పిన నిజామాబాద్ రూరల్ తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ప్రారంభించారు. కార్యాలయంలోని ఆయా విభాగాలను సందర్శించి వసతులను పరిశీలించారు. సందర్శకుల కోసం అందుబాటులోని సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు పూర్తి పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఇన్‌చార్జి రూరల్ తహసీల్దార్ వినయ్‌సాగర్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు రమన్‌రెడ్డి, శ్రీనివాస్ రావు, విజయ్‌కాంత్ పాల్గొన్నారు.

## వరి పంట పొలాల పరిశీలన



**ప్రజాపక్షం/ పెంచికల్‌పేట్** : మండలంలోని ఎలకపల్లి, పెంచికల్ పేట్, ఎల్లూర్ తదితర గ్రామాల్లో వరి పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వరి పంటకు సోకే చీడపీడల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి సీజన్‌లో పంట మార్పిడి చేయడం ద్వారా భూమి సారాన్ని కాపాడుకోవచ్చని, తద్వారా దిగుబడులు పెరుగుతాయని ఆయన వివరించారు. రైతులు అధికంగా రసాయనిక ఎరువులు వాడకుండా సేంద్రియ ఎరువుల వైపు మొగ్గు చూపాలని, ప్రకృతి వ్యవసాయం ద్వారా నాణ్యమైన పంటలు పండించవచ్చని సూచించారు. ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారిస్తే దీర్ఘకాలికంగా మంచి ఆదాయం లభిస్తుందని తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని రామకృష్ణ స్పష్టం చేశారు. పంటలకు సంబంధించి ఏవైనా సందేహాలుంటే వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల రైతులు పాల్గొని పంటలకు సంబంధించిన సమస్యలను అధికారులకు వివరించారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎఎంసి చైర్మన్ పాలెపు నర్సయ్య




**ప్రజాపక్షం/మోర్తాడ్** : కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కమ్మర్‌పల్లి ఎఎంసి చైర్మన్ పాలెపు నర్సయ్య సూచించారు. బుధవారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని శెట్పల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని నర్సయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. దీనిని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ కమ్మర్‌పల్లి వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, డైరెక్టర్ లక్మ రంజిత్, మోర్తాడ్ మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముత్యాల రాములు, శెట్పల్లి గ్రామ సర్పంచ్ పెగడ విజయ్, తొర్తి గ్రామ సర్పంచ్ కె.భూమేశ్వర్, గ్రామ నాయకులు బిల్లాల శ్రీనివాస్, అద్వల మనోజ్, బద్దం దేవేందర్, బద్దం అజయ్, చిన్న మెంచు శ్రీనివాస్, బబ్బురి లింబాద్రి, లక్మ గంగాధర్, మోర్తాడ్ ఎఓ సోమా హరిష్ కుమార్, శెట్పల్లి ఎఈఓ మహేష్, సంఘ కార్యదర్శి రఘు, గ్రామ ప్రజలు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## పిఎంశ్రీ పాఠశాల ముందస్తు బడిబాట



**ప్రజాపక్షం/వీర్నపల్లి:** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని వీర్నపల్లి పిఎంశ్రీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజిత అన్నారు. మండల కేంద్రంలో బుధవారం పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల అధికారులతో కలిసి ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలోని వసతులు, విద్యార్థుల ప్రగతికి సంబంధించిన వాల్ పోస్టర్లు, కర పత్రాలను ఆవిష్కరించి, గ్రామంలోని ప్రధాన వీధుల గుండా విద్యార్థులతో కలిసి ర్యాలీ తీశారు. ప్రభుత్వ బడుల్లో అమలవుతున్న విద్యా విధానాలు, విద్యార్థులకు అందుతున్న పథకాలను తల్లిదండ్రులకు వివరించారు. ప్రజల భాగాస్వామ్యంతోనే ప్రభుత్వ బడులు బలోపేతం అవుతాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి ఉన్నతికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముక్తార్ పాషా, ఎంపీడీఓలు బీరయ్య, సత్తయ్య, ఎంఈఓ శ్రీనివాస్, ఎస్సై లక్ష్మణ్, సెస్ డైరెక్టర్ మల్లేశం, ఉప సర్పంచ్ నరేష్, మాజీ ఎంపీటీసీ అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ స్వర్ణలత, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భీమేశ్వర స్వామిని దర్శించుకున్న మండలి ప్రతిపక్ష నాయకుడు

**ప్రజా పక్షం/ వేములవాడ :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని తెలంగాణ శాసన మండలి ప్రతిపక్ష నాయకులు, తెలంగాణ మాజీ స్పీకర్ మధుసూదనాచారి కుటుంబ సమేతంగా బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి మండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనం అందించి, స్వామి వారి శేష వస్త్రాలు, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

# జిల్లాలో పిఎన్‌జి ఏర్పాటుపై కలెక్టర్ సమీక్ష



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు మేరకు జిల్లాలో పిఎన్‌జి (పైప్డ్ నాచురల్ గ్యాస్) కనెక్షన్ల ఏర్పాటు పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఓసీఎల్ అధికారి రాహుల్ సింగ్, పౌర సరఫరాల శాఖ, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సమావేశమయ్యారు. పెద్దపల్లి జిల్లా రామగుండంలో పీ ఎన్ జీ (పైప్డ్ నాచురల్ గ్యాస్) ద్వారా సరఫరా అవుతుందని అధికారులు తెలిపారు. తర్వాత కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలో పీఎన్ జీ ద్వారా సరఫరా చేయనున్నామని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరా అధికారి ఎల్ బుచ్చిబాబు, ఈఈ సుదర్శన్ రెడ్డి, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దీన్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, మిషన్ భగీరథ, విద్యుత్, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## గురుకుల ఫలితాల్లో అక్కపెల్లిగూడ విద్యార్థుల ప్రభంజనం



**ప్రజాపక్షం/ జన్నారం :** గురుకుల ప్రవేశ పరీక్షల్లో అక్కపెల్లిగూడ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి భారీగా సీట్లు సాధించారు. ఐదవ తరగతి ప్రవేశ పరీక్షకు హాజరైన 28 మంది విద్యార్థుల్లో 23 మంది సీట్లు సాధించి పాఠశాలకు మంచి పేరు తెచ్చారు. అదేవిధంగా బుధవారం వెలువడిన ఆరు నుండి తొమ్మిదవ తరగతుల బ్యాక్ లాగ్ సీట్ల ఫలితాల్లో పరీక్ష రాసిన 8 మందిలో ఐదుగురు విద్యార్థులు మొదటి దశలోనే సీట్లు పొందడం విశేషం. ఉపాధ్యాయుల ప్రత్యేక శిక్షణ, విద్యార్థుల పట్టుదల వల్లే ఈ ఘనవిజయం సాధ్యమైందని పాఠశాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ ఎస్ఎంసి చైర్మన్, ఉపాధ్యాయుడు శ్రీకాంత్, మండల విద్యాధికారి విజయకుమార్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నా రు.

## అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు

సిరిసిల్ల డిఎస్‌పి నాగేంద్రచారి



**ప్రజాపక్షం రాజన్న సిరిసిల్ల :** అమ్మాయిల పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్ర చారి హెచ్చరించారు. బుధవారం ప్రేమపెళ్లి పేరుతో యువతిని వేధిస్తున్న యువకున్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్‌పి వివరాలు వెల్లడించారు. ఈసందర్భంగా మాట్లాడారు. ఒక యువతిని రుద్రంగి కి చెందిన సింగారపు గణేష్ అనే వ్యక్తి పరిచయం చేసుకుని ఆమెతో మాట్లాడుతు ప్రేమిస్తున్నని తనని పెళ్లి చేసుకోవాలని వేధిస్తున్నాడని ఆ యువతి సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని గణేష్ ని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించామన్నారు. అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, ప్రేమ–పెళ్లి పేరుతో వెంటపడడం, ఫోటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడతామని బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైతే రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని అన్నారు. వేధింపులకు గురైన యువతులు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## కేరళలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం



**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** కేరళ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కల్వకుంట్ల సుజిత్ రావు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.ప్రచారంలో భాగంగా వారు ప్రజలను నేరుగా కలుసుకుని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని ముఖ్య అంశాలను వివరిస్తు, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరుతూ, కేరళ రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీనే సరైన ఎంపిక అని కల్వకుంట్ల సుజిత్ రావు పేర్కొన్నారు.వారి ప్రచారానికి స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను వంచిస్తోంది

**ప్రజాపక్షం/మంథని :** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, దళితులను బీసీలను మైనారిటీ వర్గాలను వంచిస్తోందని దళిత బంధు సాధన సమితి నాయకులు తీవ్రంగా విమర్శించారు. మంథని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు ప్రభుత్వ విధానాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత బంధు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు గద్దల శంకర్, మంథని డివిజన్ దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు ఊట్ల శ్రీను మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రకటించిన 'అంబేడ్కర్ అభయహస్తం' పథకం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షలు అందిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు సంవత్సరాల కాలం గడిచినా ఇప్పటివరకు ఆ హామీ అమలు కాలేదని ఆరోపించారు.మంథని నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే అర్హులైన 132 కుటుంబాలకు దళిత బంధు నిధులు మంజూరైనా, వాటిని విడుదల చేయకుండా నిలిపివేశారని నేతలు ఆరోపించారు. కలెక్టర్ ఖాతాలో పడిన నిధులను కూడా విడుదల చేయకుండా ఆలస్యం చేస్తున్నారని తక్షణమే ఆ నిధులను విడుదల చేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో దళితులకు అండగా ఉంటామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరించడం సరి కాదని నేతలు హెచ్చరించారు. తక్షణమే దళిత బంధు, అభయహస్తం పథకాల నిధులను విడుదల చేసి, అర్హులైన కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.దళితులను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగిస్తున్నారని ఆరోపిస్తూ, సమస్యను వెంటనే పరిష్కరించకపోతే గ్రామ గ్రామాన ప్రజలను చైతన్య పరచి ప్రభుత్వంపై ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని నేతలు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మంతెన లక్ష్మణ్, మంథని డివిజన్ దళిత సంఘం సీనియర్ నాయకులు,అవునూరి రాజలింగం కమాన్‌పూర్ మండల దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు, మంత్రి రాజబాబు రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జి తోటపల్లి రాజబాబు, దళిత బంధు మంథని డివిజన్ నాయకులు జూల రమేష్, మేకల వెంకటస్వామి, గువ్వల రాజు, జనగామ సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## అంజయ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

సిపిఐ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి



**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంలో ఇటీవల మరణించిన సిపిఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జంగం అంజయ్య సంస్మరణ సభను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి హాజరై అంజయ్య చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంజయ్య కడవరకు పేదల కోసం పోరాడారని అలాంటి వారిని కోల్పోవడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరిన లోటు అని అన్నారు. ఎన్నో ప్రజా ఉద్యమాల్లో అలుపెరగని పోరాటం చేశారని, భౌతికంగా దూరం అయిన వారి ఆశయాలు మనతోనే ఉన్నాయని, అమర వీరుల ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు ముందుండి పోరాడాలని కోరారు. అంజయ్య కుటుంబానికి కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న అరుణ్‌కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్, సిపిఐ నాయకులు కడారి రాములు, ప్రజా గాయకులు గజ్జెల అశోక్, మాట్లా అశోక్, ఎమ్మార్పిఎస్ నాయకులు కానపురం లక్ష్మణ్, భగవంతం, సిపిఐ నాయకులు, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయడంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఫస్ట్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు 40 శాతం పూర్తి చేసి.. రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఆత్మ గౌరవ ప్రతీక సాకారం దిశగా ఇండ్ల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం ఇసుక ఉచితంగా అందిస్తోంది. ఇండ్లు పూర్తి చేసుకుంటున్న వారి బ్యాంకు ఖాతాల్లో ఇప్పటిదాకా రూ. 161 కోట్లకుపైగా ఆర్థిక సహాయం జమ చేసి.. రాష్ట్ర ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నది. పండుగ వాతావరణంలో గృహ ప్రవేశాల వేడుకలు సాగుతున్నాయి. సొంత ఇల్లు నిర్మించుకోవాలని ప్రతి ఒక్కరి చిరకాల స్వప్నం. ఆ కల సాకారానికి ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రూపకల్పన చేసింది. ఇండ్ల నిర్మాణానికి రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు విడుతల్లో అందజేస్తుంది. 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగులలోపు ఇంటి నిర్మాణం చేసుకోవాల్సి ఉంటుంది. 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుంది. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయి.

**ప్రజా ప్రభుత్వం సహకారం..**

ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ప్రజా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. నిర్మాణానికి అవసరమైన ఇసుక అందుబాటులో పెట్టి ఉచితంగా అందిస్తుంది. ఇంటి నిర్మాణానికి ఒక్కో దశలో అవసరమైన ఇసుక కోసం సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి/ మున్సిపాలిటీల పరిధిలో వార్డ్ ఆఫీసర్స్ తమ తహసీల్దార్ దృష్టికి ముందస్తుగా తీసుకెళ్లాలి. ఇసుక ఉచితం.. రవాణా ఛార్జీలు నిర్మాణదారులు చెల్లించాల్సి ఉంటుంది. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాలు, మెప్మా ద్వారా లక్ష రూపాయల రుణం అందించే ఏర్పాట్లు చేసింది.

వెంకట మాధవరావు, పీడీ హౌసింగ్

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అర్హులైన వారు తమ సమీపంలోని హౌసింగ్ అధికారులను సంప్రదించాలి. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయంలోనే ఇల్లు పూర్తి చేసుకునేలా జిల్లాలో మా శాఖ ఆద్వర్యంలో మోడల్ హౌస్ లు నిర్మించాము. నేరుగా సందర్శించి వివరాలు తెలుసుకోవచ్చు.